క్లుప్తంగా

'పండుగ' ఏర్పాట్ల పరిశీలన

నిజామాబాద్ సిటీ: బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా నగరంలో జరుగుతున్న ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మకరందు మంగళవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని పలు డివిజన్లలో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. రఘునాథ చెరువు, మినీ ట్యాంక్‌బండ్ ప్రాంతాలలో తనిఖీ నిర్వహించారు. ఇరిగేషన్, ఇంజినీరింగ్, శానిటేషన్ అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. జరుగుతున్న పనులపై ఆరా తీశారు. పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ ఈఈ, డీఈ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభాస్థలి..



ఖలీల్‌వాడి: నగరంలోని పాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న కాంగ్రెస్ సభ ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు దయాకర్‌గౌడ్, ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి, జిల్లా ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షులు వేణురాజ్ మంగళవారం పరిశీలించారు. పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ తొలిసారిగా ఈనెల 4న జిల్లా కేంద్రంకు విచ్చేస్తున్న సందర్భంగా ఘనంగా స్వాగతర్యాలీ, పాత కలెక్టర్ గ్రౌండ్‌లో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సభ స్థలికి రావడానికి మార్గాన్ని సభకు వచ్చిన ముఖ్యఅతిథులు తమ వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ స్థలాన్ని, వచ్చినా కార్యకర్తలు, ప్రజలు కూర్చోడానికి, వారి వాహనాలకు స్థలాన్ని పరిశీలించారు.

మున్సిపల్‌లో వైద్య శిబిరం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సిబ్బంది, కార్మికులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ వైద్య శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడారు. మున్సిపల్‌లో వందల సంఖ్యలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తుంటారని తెలిపారు. వారికి ఉచితంగా ఆరోగ్య శిబిరం నిర్వహించి అవసరమైన పరీక్షలు చేయడం అభినందనీయమన్నారు. మేనేజర్ జనార్దన్, శానిటేషన్ ఎస్‌ఐలు, జవాన్లు, కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలను పెంచాలి



నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని సీఐటీయూ నాయకులు రమేష్ బాబు అన్నారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగడం లేదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన అది నెరవేరలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నాయకులు భూపతి, ఏక్‌నాథ్, సంతోష్ సింగ్, రవి పాల్గొన్నారు.

ప్రకృతివనాలను శుభ్రంగా ఉంచాలి



సిరికొండ: పల్లె ప్రకృతి వనాల(పీపీవీ)ను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని, నర్సరీని, గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఎంపీడీవో తనిఖీ చేశారు. పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. చిన్నవాల్గోట్‌లో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: వరల్డ్ బెస్ట్ టీచర్ ఇంటర్నేషనల్ అవార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్‌కు చెందిన ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈఎస్‌ఎస్ నారాయణ మాస్టార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఎయిడెడ్, ప్రయివేట్, అధ్యాపకులు, ఉపాధ్యాయుల నుంచి ఈనెల 5లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 96523 47207 నంబర్‌ను సంప్రదించాలని వారు సూచించారు.



నగరంలోని శ్రీచైతన్య పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు..



సారంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



కాకతీయ పాఠశాలలో బతుకమ్మల నిమజ్జనం

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడారు. అనంతరం స్థానిక చెరువులు, కుంటలలో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మంచిప్పలో బతుకమ్మలను పేరుస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు



ధర్పల్లిలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో..



మహాలక్ష్మీనగర్‌లో..



మాధవనగర్ రెయిన్‌బో పాఠశాలలో బతుకమ్మల వద్ద విద్యార్థులు



నగరంలో ఫ్యూచర్‌లైన్ పాఠశాలలో..



ఎస్‌ఎస్‌ఆర్ డిస్కవరి స్కూల్‌లో..



మంచిప్పలోని జ్ఞానోదయ హైస్కూల్‌లో..



సిరికొండ ప్రతిభ హైస్కూల్‌లో..



సెయింట్ జేవియర్ పాఠశాలలో..



నగరంలో కోటగల్లి ప్రాథమిక పాఠశాలలో..



కులాస్‌పూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో..



ఒడ్డెరకాలనీ పీఎస్‌లో..



సిర్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో..



బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్‌లో..



కాలూరు ప్రభుత్వ పాఠశాలలో..



ధర్పల్లిలోని హంస వాహిని పాఠశాలలో..

కొనసాగుతున్న స్వచ్ఛతా హీ సేవ





గూపన్‌పల్లిలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు.. వినాయక్‌నగర్‌లో..

నిజామాబాద్ సిటీ : నగరంలో మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమరవీరుల స్థూపం వద్ద ర్యాలీ నిర్వహించారు. గూపన్‌పల్లిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, ర్యాలీ నిర్వహించారు. విజేతలకు కార్పొరేటర్ చిటికెల శ్రీనివాస్‌రెడ్డి బహుమతులు అందజేశారు. అడిషనల్ కమిషనర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ అర్బన్ : నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సీబీసీ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాలలో విద్యార్థులు శ్రమదానంతో పాటు ముందస్తు గాంధీ జయంతిని నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, ప్రిన్సిపాల్ నరేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. స్వచ్ఛత కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొని, ప్రతి ఒక్కరికి స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించాలన్నారు. రషీద్, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల శ్రమదానం

హిందూధర్మ రక్షణకు ముందుంటా

సుభాష్‌నగర్: హిందూ ధర్మరక్షణ, సంస్కృతీసంప్రదాయాల పరిరక్షణకు 'ధన్‌పాల్' ట్రస్ట్ ద్వారా కృషి చేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మార్వాడీగల్లిలో డీఎస్‌ఎన్ కార్యాలయంలో మంగళవారం ధన్‌పాల్ లక్ష్మీబాయి, విఠల్‌గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవిమాత మండపాలకు పట్టుచీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్, ఎమ్మెల్యే ధన్‌పాల్ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. నగరంలోని 250 దుర్గామాత మండపాలకు పట్టుచీరలు పంపిణీ చేశామని తెలిపారు. 11 ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా ఆధ్యాత్మిక, హిందూ ధర్మరక్షణ కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు ధన్‌పాల్ ఉదయ్, న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, హరీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మండపాల నిర్వాహకులకు పట్టుచీరలు పంపిణీ చేస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక

ఖలీల్‌వాడి: కామారెడ్డి ఆర్పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ జాల సుధాకర్ ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆర్పీఎఫ్ సీఐ సుబ్బారావు, సిబ్బంది మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,900	వెండి (కిలో)	94,000
22 క్యారెట్స్	71,872	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	50	80
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	50
జీరకాయ	40	60	దోసకాయ	40	60
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	45	75
పాలకూర	50	90	కరివేపాకు	50	75
మెంతికూర	60	100	చామగడ్డ	50	75
కొత్తిమీర	60	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

ఘనంగా వృద్ధుల దినోత్సవం



సాయిగంగ వృద్ధాశ్రమంలో వృద్ధులతో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి)లోగల సాయిగంగా వృద్ధుల ఆశ్రమంలో లయన్ సహారా ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వృద్ధులకు పండ్లు, స్నాక్స్ అందజేశారు. అలాగే రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి 24 కుర్చీలు వితరణ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు భూమారెడ్డి దంపతులను అభినందించి సన్మానించారు. క్లబ్ ప్రతినిధులు నరసింహారావు, ధనుంజయ్‌రెడ్డి, ఉదయ సూర్యభగవాన్, గంగారెడ్డి, ధర్మపురి సురేందర్, తులసీదాస్ పటేల్, రాజ్‌కుమార్ సుబేదార్, సతీష్ షాహ, శ్రీనివాస్, ఆకుల అశోక్, ఇందూరి శ్రీనివాస్, జ్ఞాన ప్రకాష్, పార్సి రాజేశ్వర్, శ్రీకాంత్ జవహర్, తదితరులున్నారు.

నిజామాబాద్ రూరల్ : కసాబ్‌గల్లిలోని ఆర్యసమాజ్ మందిరంలో మంగళవారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా శబ్ద తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో ఆర్యసమాజ్ నిజామాబాద్ అధ్యక్షులు కరిపె సూర్యప్రకాష్‌ను సేర్ల దయానంద్ సన్మానించారు. రాజేశ్వర్, మేనేజర్ రాజన్న, ప్రవీణ్‌కుమార్ లున్నారు.



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

సమస్యలు పరిష్కరించండి



రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెయూలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎన్‌ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వర్సిటీ ఎన్‌ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు బాణోత్ సాగర్ నాయక్ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ యాదగిరికి వినతి పత్రం అందజేశారు. క్యాంపస్‌లో రాత్రిపూట వీధి దీపాలు వెలగడం లేదని, విద్యార్థులు రాత్రి వేళల్లో లైబ్రరీ వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందించారు. రిజిస్ట్రార్‌ను కలిసిన వారిలో హరీశ్, సందీప్, రాజేంద్ర ప్రసాద్, దేవేందర్, చందర్ రాథోడ్ తదితరులు ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 1.30 7.30 10.40
స్క్రీన్-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్-4	సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం(తెలుగు)
నటరాజ్	దేవర పార్ట్-1(తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

సంక్షిప్తం

సీజ్ చేసిన ఇసుక వేలం



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక కుప్పలను రెవెన్యూ అధికారులు మంగళవారం వేలం వేశారు. సుమారు 50ట్రాక్టర్ల ఇసుకను తహసీల్దార్ మాలతి ఆధ్వర్యంలో వేలం నిర్వహించగా.. దుబ్బాక గ్రామానికి చెందిన చిన్నోళ్ల వినోద్ రూ.72,500లకు స్వాధీనం చేసుకున్నారు. ఆర్ఐ రాజేశ్వర్, ఎమ్మార్ఐ రవి ఉన్నారు.

సిరికొండలో స్వచ్ఛభారత్ దివస్



సిరికొండ: మండల కేంద్రంలోని పీఏసీఎస్, ఎన్డీసీసీ బ్యాంకు వద్ద మంగళవారం స్వచ్ఛభారత్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ గంగాధర్, బ్యాంక్ మేనేజర్ సీఈవో గిరిధర్ బ్యాంకు సిబ్బంది మొక్కలు నాటారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



నిజామాబాద్ రూరల్: సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ రంగు కృష్ణంరాజు పేర్కొన్నారు. ఈసందర్భంగా మంగళవారం విద్యార్థులను హెచ్‌ఎం లలిత, పీఈటీ అభినందించారు. సల్ల సత్యనారాయణ, శ్రీధర్, నాగరాజు, విజేష్, రాధాకృష్ణ, గోపాల్, గంగాధర్, జావిద్ పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలకు..



మోపాల్: మండలంలోని మంచిప్ప జ్ఞానోదయ హైస్కూల్ పాఠశాల విద్యార్థిని నిశిత రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు కోచ్ నరహరి నాయక్ తెలిపారు. ఇటీవల నగరంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో తైక్వాండో జిల్లాస్థాయి పోటీల్లో నిర్వహించగా విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈసందర్భంగా విద్యార్థినిని కరస్పాండెంట్ శంకర్, కోచ్ నరహరి నాయక్ అభినందించారు.

కవిత ఆరోగ్యంగా తిరిగి రావాలని పూజలు

నిజామాబాద్ రూరల్: మండల పరిధిలోని గూపన్‌పల్లి వద్ద గల లక్ష్మీగణపతి ఆలయంలో మంగళవారం జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత అనారోగ్యంతో హైదరాబాద్‌లో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుందన్నారు. ఆమె ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని ఆమెకు భగవంతుడు నిండు ఆయుషు ఇవ్వాలని పూజలు చేసినట్లు తెలిపారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

సుభాష్‌నగర్: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డిని మంగళవారం మార్కెట్‌యార్డులోని గుమాస్తా, దడువాయి సంఘం ప్రతినిధులు సన్మానించారు. సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కోర్వ రాజేంద్రప్రసాద్, అశోక్, శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, ఉమేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ ఎంఈవోకు..

సిరికొండ: మండల విద్యాశాఖ అధికారి రాములును మంగళవారం హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్, సభ్యులు రవి, ప్రశాంత్, దిలీప్, పీడీ నాగేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నిజామాబాద్ రూరల్: వినాయక్‌నగర్‌లోని తెలంగాణ సామాజిక రచయితల సంఘం కార్యాలయంలో మంగళవారం సంఘం జిల్లా అధ్యక్షుడు, రచయిత ప్రేమ్‌లాల్ రూపొందించిన 'జల నినాదాలు' అనే కరపత్రాలను ముఖ్యఅతిథి ఇంద్రజాలికుడు జాదు రంగనాథ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రేమ్‌లాల్, వేముల శేఖర్‌లు తదితరులు పాల్గొన్నారు.